W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-8-2025





## ఖమ్మంలో డ్రెయిన్ పనుల పరిశీలన

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 54వ డివిజన్‌లో జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించిన కమిషనర్, పనుల నాణ్యత, ప్రమాణాలపై సమగ్ర సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచిం చారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



08



09

### పత్తి మార్కెట్‌లో

# చెస్ బిల్లుల దొంగతనం

## గుంటూరులో బిల్లుల బాగోతం... ఖమ్మంలో వ్యాపారుల కలకలం

- పత్తి మార్కెట్‌లో 'చెస్ బిల్లుల' దొంగతనం.!
- దొంగ 'చెస్' బిల్లులకు అధికారుల అండ.. రాజకీయ ఆశ్రయం
- రైతుల చెమటతో దందాలు... మార్కెట్‌లో రాజీ ప్రయత్నాలు
- ఖమ్మం పత్తి మార్కెట్ మళ్లీ వార్తల్లోకి ఎక్కిన వైనం

రైతులు రక్తం ధారపోసి, చెమట చిందించి పండించిన పత్తికి న్యాయమైన ధర లభించాలని, లావాదేవీలు పారదర్శకంగా ఉండాలని మార్కెట్ యార్డులు స్థాపించబడ్డాయి. కానీ నేటి పరిస్థితి భిన్నంగా ఉంది. ఖమ్మం పత్తి మార్కెట్‌లో జరిగిన తాజా 'చెస్ బిల్లుల' దందా దీనికి నిదర్శనం. ఒక ట్రేడర్ పేరుతో నకిలీ చెస్ బిల్లులు ముద్రించి, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో ఉన్న ఒక ప్రముఖ సంస్థకు పత్తి సరఫరా చేసిన విషయం వెలుగులోకి రావడం సంచలనం సృష్టిస్తోంది. ఆ సంస్థ తమ లెక్కలు సరిచూసుకోగా, రికార్డులు సరిపోలకపోవడంతో అసలు దందా బయటపడింది. ఈ దొంగ బిల్లులతో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయని వ్యాపార వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఖమ్మం, మహా

### దొంగ బిల్లుల వెనుక వలయం

సాధారణ వ్యాపారి ఇంత పెద్ద దందాకు ఒంటరిగా తెగబడటం అసాధ్యం. మార్కెట్‌లోని కొంతమంది అధికారులు, ప్రభావశీలుల అండ లేకుండా నకిలీ చెస్ బిల్లులను ముద్రించడం సాధ్యం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. బిల్లుల ముద్రణ, లావాదేవీల ట్యాలీ, ఎగుమతులకు అవసరమైన అనుమతులు - ఇవన్నీ ఒక బలమైన నెట్‌వర్క్ లేకుండా జరగవు.

### ఎలా బయటపడింది?

గుంటూరులోని కంపెనీ తమ లెక్కలను సరిచూడగా, ఇన్‌పుట్ రికార్డులు ఖమ్మం మార్కెట్ రికార్డులతో సరిపోలలేదు. దీంతో అనుమానాలు మొదలయ్యాయి. వెంటనే ఆ సంస్థ అధికారులు విచారణ జరిపి ఖమ్మం మార్కెట్‌ను సంప్రదించగా, ఆ బిల్లులు నకిలీవని తేలింది.



08

రూ.300 కోట్లతో నర్మెట్టలో

## ఆయిల్ పామ్ పరిశ్రమ సిద్ధం

- రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణపై దృష్టి
- రైతుల బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు
- ప్రతి నెలా పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో దాదాపు రూ.300 కోట్లతో నిర్మితమైన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ పరిశ్రమ పూర్తి స్థాయిలో సిద్ధమై, ప్రారంభోత్సవానికి సన్నద్ధమైంది.



07

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు.

# సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా చంద్ర ఎన్నిక



**జూలూరుపాడు, ఆగస్టు 23, (మహా):** ఈనెల 20 నుంచి 22వ వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగవ రాష్ట్ర మహా సభలలో జూలూరుపాడు కు చెందిన చంద్ర నరేంద్ర కుమార్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆయన విద్యార్థి దశ నుంచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడిగా, సిపిఐ మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో వివిధ హోదాలలో ప్రస్తుతం పని చేస్తున్నారు. జరిగిన పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలలో ఆయనను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషి చేస్తానని, నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబీర్ పాషాకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి



**తిరుమలాయపాలెం,మహా:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం పోలీసు స్టేషన్లో,మండల గణేశ్ విగ్రహాల నిర్వహణ కమిటీలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ నవరాత్రుల్లో ఎలాంటి ఘర్షణలకు తావివ్వొద్దన్నారు. గణేష్ నిర్వహణ కమిటీయొక్క వివరాలు మీ సేవా ద్వారా టీ.ఎస్.పోలీస్ పోర్టల్ ఆన్లైన్ అప్లికేషన్లో పక్కగ్గా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ లో డీడీ కట్టి, విద్యుత్ శాఖద్వారా గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్ పొందాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా,తిరుమలాయపాలెం మండలంలో మొత్తం40 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో ఒక్కొక్క సెక్టర్ కు 10గ్రామాల చొప్పున, నాలుగు సెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని గణేష్ కమిటీ వారు వారి సెక్టర్ పరిధిలో నియమాలు పాటించాలన్నారు. సౌండ్ పొల్యూషన్ లో భాగంగా సమయపాలన పాటిస్తూ.. మైక్ సెట్ లు నిర్వహించాలని తెలిపారు. ట్రాక్టర్ మరియు ఇతర వాహనాల్లో, గణేష్ విగ్రహం ఏర్పాటు చేసి ఊరేగింపు సమయాలలో, చిన్నపిల్లలు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని , వాహనాలలో చిన్న పిల్లలను ఎక్కించరాదని సూచించారు. నిమజ్జనం సందర్భంగా, ఊరేగింపులకు డీజే అనుమతులు నిరాకరించడం జరిగిందని తెలిపారు. పక్కాగా నిమజ్జనం రూట్ మ్యాప్ ఇవ్వాలన్నారు.వాట్సప్ గ్రూపు ద్వారా గణేష్ కమిటీకి పోలీసువారి కో-ఆర్డినేషన్ ఉంటుందని తెలిపారు. భద్రతలో భాగంగా,ప్రతి గణేష్ మండపం వద్ద, తప్పనిసరిగా సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్, ఎంపీడీఓ షేక్.సిలార్ సాహెబ్,అదనపు ఎస్సై రామలింగ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు. గణేష్ మండపాల నిర్వహణ కమిటీలు పాల్గొన్నారు.

# నగర సమస్యలపై మేయర్, అధికారులు దృష్టి సారించాలి: విక్రమ్

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మీద ఖమ్మం మేయర్, కమిషనర్ దృష్టి సారించాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో పార్టీ ఖమ్మం అర్బన్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రోడ్ లు విస్తరణ పేరుతో పనులు ప్రారంభించి వదిలేయడం వల్ల నగర ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు అని విమర్శించారు. పాత మున్సిపాలిటీ నుంచి రిక్కా బజార్ మీదుగా చర్చి కాంపౌండ్ వరకు రహదారి విస్తరణ ప్రారంభించి కొన్ని నెలలు అవుతున్నా రోడ్ పని పూర్తి చేయకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ నుంచి ఇల్లందు రోడ్ పనులు గత సంవత్సరం నుంచి తిరిగి రహదారి పనులు పూర్తి చేయకపోవడంతో చిన్న వర్షాలకు రోడ్ పాడు అవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు అని ఆరోపించారు. అల్లిపురం – కొత్తగూడెం రోడ్, రైల్వే స్టేషన్ రోడ్ ఇలా ప్రధానమైన రహదారులు పనులు నత్తనడకన సాగుతున్నాయి అని తెలిపారు. ఖమ్మం బస్సు డిపో రోడ్ వెడల్పు చేసి , రోడ్ మధ్యలో ప్యాచ్ వర్క్ చేయాలని డిమాండ్ చేశారు. విలీన ప్రాంతాల్లో డ్రైనేజీ, వీధిలైట్లు, రహదారి పనులు కోసం తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పెన్షన్ లు తదితర సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం కదిలి ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే. మీరా సాహిబ్, పార్టీ అర్బన్ మండల కార్యదర్శి బి ఉపేంద్ర, నాగేశ్వరరావు, ఎం. ఉపేంద్ర , జనార్ధన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు సృజనాత్మక వెలికి తీసేందుకే బ్యాగ్ లెస్ డే









**ఖమ్మం, ఆగస్టు -23, మహా:** విద్యార్థుల్లో అభిరుచి, ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ, ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్త్యకమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం, సంగీతం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి, పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హోంవర్క్ బరువును తగ్గించి, ఆటపాటలు, క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బేస్డ్ లెర్నింగ్, ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు.






# చిట్టి చేతులు గట్టి సంకల్పం

## స్మార్ట్ కిడ్జ్ లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథుల తయారీ

- మట్టి గణపయ్యలను తయారు చేసిన చిట్టి చేతులు
- చైతన్య పరిచిన ఎకో ఫ్రెండ్లీ అవగాహన ర్యాలీ

**ఖమ్మం ఆగస్టు 23, మహా:** చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తయారు చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు. ఖమ్మంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను అందంగా రూపొందించారు. మట్టి గణపయ్యలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. పలు రకాల కూరగాయలతో, పండ్లతో, పూలతో, దినుసులతో, బియ్యం, బిస్కెట్స్, ఇడ్లీ, ఆకులు పలు రకాల ఆకృతులలో గణనాధులకు రూపం ఇచ్చారు.అనంతరం చిన్నారులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో నగరంలోని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపయ్యలనే పూజించాలని,పర్యావరణాన్ని రక్షించాలని, రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజించకుండా పర్యావరణానికి రక్షణ కల్పించాలని కోరుతూ జరిపిన ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకుని, చైతన్యపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, భక్తులందరూ మట్టి వినాయకులతోనే గణేష్ వేడుకలను, పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.పర్యావరణాన్ని, చెరువులను, నీటి వనరులను కాలుష్యరహితంగా ఉంచడానికి ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలకే పూజలు జరపాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తమ పాఠశాలలో కాలుష్యరహిత పర్యావరణ రక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతోనే మట్టి గణపయ్యలు తయారు చేయడం జరిగిందని తెలిపారు గణేష్ వేడుకలను పర్యావరణహితంగా, ఆధ్యాత్మికంగా, కాలుష్య రహితంగా ప్రజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.









## ఆగస్టు 26 లోపు టి.ఎం.ఆర్. జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, ఆగస్టు 23, మహా:** ఆగస్టు 26 లోపు మైనారిటీ అభ్యర్థులు ఉమ్మడి జిల్లాలోని టి.ఎం.ఆర్. జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.జె. అరుణ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల మైనార్టీ విద్యార్థుల నుంచి ఖమ్మం ఉమ్మడి జిల్లా లోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆఫ్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎంపీసీ/బైపీసీ గ్రూపులలో ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను ఆగస్టు 26 లోపు సమర్పించాలని, ప్రవేశ పరీక్ష ఆగస్టు 29న జరుగుతుందని అన్నారు.టిఎంఆర్ జూనియర్ కళాశాల వివరాల కోసం విద్యార్థులు ఖమ్మం బాలికలు సిఓఈ కేంద్రం, కొత్తగూడెం బాలురు సిఓఈ కేంద్రం ఫోన్ నెంబర్ లు 9154365017, 7893116918 నందు సంప్రదించాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేద ప్రజల యుగస్వరం సురవరం

**ఖమ్మం, ఆగస్టు 23, మహా :** దేశవ్యాపితంగా పేద, కార్మిక వర్గాల గొంతుకగా చట్టసభలలో బయట తనగళాన్ని వాణిని వినిపించిన సురవరం సుధాకర్ రెడ్డి ప్రజల యుగస్వరమని సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తెలిపారు. బాల్యంలోనే తిరుగుబాటు పంథాను అవలంభించిన సుధాకర్రెడ్డి కడవరకు అదే పంథాను కొనసాగించారని ఆయన తెలిపారు. శుక్రవారం మరణించిన సి.పి.ఐ జాతీయ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్రెడ్డి సంతాపసభ శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్భవన్లో జరిగింది. సురవరం చిత్రపటానికి సి.పి.ఐ నాయకులు, కార్యకర్తలు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శింగునర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాపితంగా విద్యార్థి, యువజన ఉద్యమాలను నిర్మించారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా ప్రారంభమైన ఆయన జీవితం రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శివరకు సాగిందన్నారు. ఈ సభలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పుచ్చకాయల కమలాకర్, వై.సాంబశివరెడ్డి, కూచిపుడ్డి రవి జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, వరదనర్సింహారావు, ఎస్.కె. సైదా తదితరులు పాల్గొన్నారు.




## రైతులు నానో యూరియా ను వినియోగించండి: అగ్రికల్చర్ ఏఓ

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రైతులకు నానో యూరియా పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ రైతులకు నానో యూరియా ప్రయోజనాలను వివరించారు. 500 మిల్లీల నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానమని తెలియజేశారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో ఖర్చు తక్కువ అవుతుందని, నేరుగా ఆకుల పైన పిచికారి చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని, వాతావరణ నీటి కాలుష్యం మరియు భూమి కాలుష్యాన్ని కూడా నానో యూరియా వాడడం వల్ల తగ్గించవచ్చని సూచించారు. అనంతరం కేశవాపురం గ్రామంలోని లక్ష్మీ నారాయణ అనే రైతు వరి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ వారి సూచన మేరకు నానో యూరియా మరియు నానో డిఏపి కలిపి పిచికారి చేయగా వారి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య, ప్రియాంక రైతుల పాల్గొన్నారు.





# ఖమ్మం మేయర్ సీటు ఎస్సీలకు ఇవ్వాలి

**ఖమ్మం, మహా:** మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి వచ్చే కార్పోరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానం ఎస్సి సామాజికవర్గానికి కి కేటాయించాలని మాల మహానాడు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ కమిషనర్ ని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వివిధ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఇంతవరకు ఎస్స రిజర్వేషన్ కాలేదన్నారు. దానికి కమీషనర్ స్పందిస్తూ ఎన్నికల కమిషన్ వారికి విన్నవిస్తామని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ స్థానిక సరిత క్లినిక్ గుట్టమీద నీటి సమస్య ఉన్నందువలన దానిపై కమీషనర్ కి సరిత క్లినిక్ గుట్టమీద సుమారు 150 కుటుంబాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వారు పనికి పోతేనే ఇల్లు గడుస్తుంది రెండు గంటలు నీళ్లకోసమే సమయాన్ని కేటాయించాల్సి వస్తుంది, కాబట్టి దీనిపై ఆలోచించి వెంటనే వారికి ఇంటింటికీ , మిషన్ భగీరథ టాప్ కనెక్షన్ ను ఇచ్చి నిరుపేద కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని దీనిపై కమీషనర్ వెంటనే స్పందించి త్వరలో గుట్టమీద ఇంటింటికి టాప్ కనెక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేస్తానని వారు చెప్పడం జరిగింది, సరిత క్లినిక్ గుట్టపై మిషన్ భగీరథ నీటిని కనెక్షన్లు ఆ 150 కుటుంబాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇంచార్జ్ దా మల్లసత్యం, ఖమ్మంజిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు, మరియు మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను ,పాల్గొని వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది.



## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యునిగా బాగం

### కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా

### కార్యవర్గసభ్యులు దండి సురేష్, జితేందర్రెడ్డి






**ఖమ్మం, ఆగస్టు 23,మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యదర్శివర్గసభ్యునిగా జిల్లాకు చెందిన బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. మూడు రోజులపాటు మేడ్చేల్ జిల్లా గాజుల రామవరంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. నేలకొండపల్లి మండలం మూటాపురంలో రైతు కుటుంబంలోజన్మించిన బాగం హేమంతరావు విద్యార్థి ఉద్యమంలో పనిచేశారు. ఎ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా కార్యదర్శి, ఎ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన ఆయన సుదీర్ఘకాలం ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా విభజన అనంతరం అవశేష ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, డి.సి.సి.బి. ఉపాధ్యక్షులుగా పనిచేశారు. మూటాపురం పె.ఎ.సి.ఎస్. అధ్యక్షునిగా పనిచేస్తున్న బాగం హేమంతరావు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, సి.పి.ఐ జాతీయ సభ్యునిగా కొనసాగుతూ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యునిగా ఎన్నికయ్యారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన మహ్మద్ మౌలానా అత్యంత కీలకమైన సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ ఛైర్మెన్గా ఎన్నికయ్యారు. సీనియర్ కమ్యూనిస్టుగా జిల్లాకు చిర పరిచితులైన మౌలానా ఛైర్మెన్ ఎన్నిక కవాడం ఇది రెండోసారి. సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర సమితి సభ్యులుగా యర్రాబాబు, ఏపూరి లతాదేవి, ఎస్.కె. జానిమియా, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ఆహ్వానితులుగా అజ్మీర రామ్మూర్తి, మహ్మద్ సలాం, బి.జి.క్లెమెంట్లు ఎన్నికయ్యారు.



## కాంగ్రెస్ పాలనను వ్యతిరేకిస్తూ బిజెపి బైక్ ర్యాలీ

**జూలూరుపాడు, ఆగస్టు 23, (మహా):** బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో శనివారం బైకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు ధర్నా చేశారు. అనంతరం స్థానిక సమస్యలపై తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లు మండల రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే కాకుండా, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్రం రాష్ట్రానికి కావలసినంత యూరియా అందించిన రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలన వలన కొరత ఏర్పడుతుందని ఎద్దేవా చేశారు. మండల వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నున్న రమేష్, దుదుకూరు కార్తీక్, సిరుపరపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# మిషన్ భగీరథ సిబ్బంది విధుల బహిష్కరణ





**నేలకొండపల్లి, ఆగస్టు 23 మహా:** మూడు నెలలుగా వేతనాలు అందక... మిషన్ భగీరథ సిబ్బంది.. కార్మికులు అవస్థలు పడుతున్నారు. అర్ధాకలితో విధులు చేపట్టలేమని...అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరిస్తున్నామని మిషన్ భగీరథ జేఏసీ నిర్ణయించింది. ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాలలో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు ఫిటర్స్, ఎలక్ట్రీషియన్స్, పంపు ఆపరేటర్స్, వాల్ ఆపరేటర్స్, హెల్పర్స్ మొత్తం జిల్లాలో 463 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి గత మూడు నెలల నుంచి దాదాపు రూ.3 కోట్ల వరకు వేతనాలు బకాయిలు రావాల్సి ఉంది. కానీ వేతనాలు రాకపోవటంతో అందినకాడికల్లా అప్పులు చేసి.. కుటుంబాలను పోషించుకుంటున్నారు. పస్తులతో విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఈ నెల 12 న మిషన్ భగీరథ అధికారులతో జేఏసీ నాయకులు చర్చలు జరిపారు. వేతనాలు అందకపోవటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కాగా అధికారులు ఈ నెల 21 లోపు చెల్లించే ఏర్పాట్లు చేస్తామని చెప్పటంతో శాంతించారు. కానీ వేతనాలు విషయంలో జిల్లా అధికారులు పట్టించుకోవటం లేదని..శుక్రవారం మరోమారు జిల్లా అధికారులను కలిసి వారి గోడు వినిపించారు. కానీ అధికారులు చేతులెత్తేయటంతో చేసేది లేక కార్మికులు విధుల బహిష్కరణ కు దిగారు. జేఏసీ అత్యవసర సమావేశం ను నిర్వహించి విధుల బహిష్కరణ ఒక్కటే మార్గమని శుక్రవారం అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరణ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. దీంతో జిల్లాలో తాగునీటి సమస్య ప్రజలను వెంటాడునున్నది. మూడు నెలల పెండింగ్ తో పాటు, నాల్గోవ కూడ పూర్తి కావస్తుందని... నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని కార్మికులు ఆరోపించారు. జిల్లాలో నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, రఘునాథపాలెం, ముదిగొండ, ఖమ్మం రూరల్, వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఏన్కూర్, జూలురుపాడు మండలాలలో మిషన్ భగీరథ సిబ్బంది విధుల బహిష్కరణ చేయాలని నిర్ణయించినట్లు జేఏసీ నేత మద్దెల రవి కోరారు. తమ పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు. విధులకు హజరు కాలేమని పేర్కొన్నారు. వేతనాలు రాకపోగా.. ప్రతీ రోజు వాహనాల కు పెట్రోల్ కు రూ.100 వరకు ఖర్చు వస్తుందని జేఏసీ నేత మద్దెల రవి కోరారు. తమ పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు విధులకు హజరు కాలేమని పేర్కొన్నారు. వేతనాలు రాకపోగా.. ప్రతీ రోజు వాహనాల కు పెట్రోల్ కు రూ.100 వరకు ఖర్చు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడు అర్ధం చేసుకుని..వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారు.

## కేంద్ర,రాష్ట్ర పాలకులకు పట్టని రైతు ఘోస



**కారేపల్లి, మహా :** రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ వివక్షత, ముందుచూపులేని రాష్ట్ర ప్రభుత్వ చేతలతో రైతులు ఘోస పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో మాజీ సర్పంచ్ అమరజీని కరపటి రాములు 12 వ వర్ధంతి నిర్వహించారు. పార్టీ పతాకాన్ని కరపటి సీతారాములు అవిష్కరించారు. ఈసందర్భంగా దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగిన సభలో బంతు రాంబాబు మాట్లాడుతూ యూరియా కొరత కు బాధ్యులు మీరంటే మీరని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆరోపించుకుంటూ రైతులను పట్టించుకోవటం లేదన్నారు. రైతులు చేలు పనులు పక్కన పెట్టి యూరియా కోసం తెల్లవార్లు పడిగాపులు కాయాల్సిన పరిస్ధితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, వల్లేబోయిన కొండలరావు, యనమనగండ్ల రవిబాబు, సురభాక సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



**ముదిగొండ ఆగస్టు 23 మహా:** విద్యార్థిని,విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకో వాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాగపద్మజ అన్నారు. నో బ్యాక్ డే కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలో ముదిగొండ,మేడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆమె శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా పాఠశాలల్లోనే తరగతి గదులను తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ నెలలో ప్రతి నాలుగో శనివారం పాఠశాలల్లో నో బ్యాక్ డే నిర్వహించాలన్నారు.విద్యార్థులు పుస్తకాలు కాకుండా ఆటలు,క్రీడలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడమే నో బ్యాక్ డే ఉద్దేశమన్నారు. విద్యార్థిని,విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు బ్యాగులకు,బదులు సరదాగా ఒకరోజు గడిపేందుకు ప్రోత్సహించే కార్యక్రమమే నో బ్యాక్ డేన్నారు.విద్యార్థులు శారీరిక,మానసిక అభివృద్ధి ఆలోచనత్మకంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల రమణయ్య, మండల ప్రజా పరిషత్ సూపరింటెంట్ బండి భాస్కరరావు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాంతికుమారి,బండి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది రోషిని,భవాని పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిని నిర్మాణం చేయాలని వినతి

**ముదిగొండ ఆగస్టు 23 మహా:** ముదిగొండ నుండి ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్డు వరకు అధ్వానంగా ఉన్న రహదారిని నూతన రహదారిగా నిర్మాణం చేపట్టాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయంలో యూడిసి నాగలక్ష్మి ఆర్ఐ ప్రసన్న కుమార్లకు శనివారం వినతపత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రబోలు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముదిగొండ నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి గుంటలమయంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే రహదారిని నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకొని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేయాలని,ఇటీవల కురిసిన భారీ వర్షానికి పంట నష్టపోయిన రైతులను గుర్తించి పంట నష్టపరిహారం మంజూరు చేయాలన్నారు.రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నారని,సకాలంలో రైతులకు యూరియాను అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లిక శ్రీకాంత్,రమణయ్య,శ్రీనివాస్,గోవర్ధన్ రెడ్డి, రాములు,వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## అందుబాటులో యూరియా



**ముదిగొండ ఆగస్టు 23 మహా:** మండలంలోని అన్నదాతలు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,రైతులందరికీ యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి(ఏఓ) ఎస్ సరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ముదిగొండ,మేడేపల్లి సొసైటీలతోపాటు,ప్రైవేటు డీలర్స్ వద్ద యూరియా ఉందని,ఇప్పటివరకు 830 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి వచ్చిందని,790 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు వినియోగించుకున్నారని,మరో 40 మెట్రిక్ టన్నుల యూరియా ప్రస్తుతానికి అందుబాటులో ఉందని యూరియా కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.మండలంలో యూరియా కొరత లేదని,రైతులందరూ యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవద్దని ఏఓ సరిత రైతులను కోరారు.

## 11కెవి విద్యుత్ లైన్లో పరిశీలన



**ముదిగొండ ఆగస్టు 23 మహా:** మండలపరిధిలో వెంకటాపురంలో జనావాసాల ఇళ్లపై,11కెవి విద్యుత్తు లైన్లో ఉండటంతో వాటిని మార్చాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.స్పందించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసచారి, డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరరావు, ముదిగొండ ఏడిఈ బి రామకృష్ణారావు,ఆర్అండ్బి ఈఈ శనివారం గ్రామాన్ని సందర్శించి ఇండ్ల పైనుండి వెళుతున్న విద్యుత్ లైన్లను పరిశీలించారు.స్థానిక ప్రజలతో వారు మాట్లాడి త్వరలోనే విద్యుత్తు లైన్లను మారుస్తామని,ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారి కోరారు.ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ తనిఖీ



**ముదిగొండ ఆగస్టు 23 మహా:** మధిర మండలం కిష్టాపురం ఉన్న,తెలంగాణ సాంఘీక సంక్షేమ ముదిగొండ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను తాహశీసిల్దార్ కె సునీత ఎలిజిబెత్ శనివారం అకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆమె హాస్టల్ ను కలియతిరిగే నిశితంగా పరిశీలించి తనిఖీ చేశారు, పరిశుభ్రత,వైద్య సదుపాయాలు,ఆహార విషయాల గురించి విద్యార్థులతో ఆమె మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలన్నారు.విద్యార్థుల పట్ల దురుసుగా,అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆమె హాస్టల్ సిబ్బందిని హెచ్చరించారు.విద్యార్థులు బాగా చదువుకొని పూర్తి అప్రమత్తత కలిగి ఉండాలని,ప్రభుత్వం గురుకులాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక సదుపాయాలు కల్పిస్తుండగా,విద్యార్థులకు అందించే విధంగా పాఠశాల,కళాశాల అధ్యాపక బృందం కృషి చేయాలని తాహాశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్ చెప్పారు.

## అక్రమ క్వారీలను పరిశీలించిన మైనింగ్ ఏడి



**జూలూరుపాడు, ఆగస్టు 23, (మహా):** మండలంలో అక్రమంగా మట్టి తోలకాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా జోరుగా రవాణా జరుగుతున్న నేపథ్యంలో వార్తా కథనాలకు స్పందించిన కొత్తగూడెం మైనింగ్ ఏడి దినేష్ స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి అక్రమ క్వారీలను శనివారం పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ టి శ్రీనివాస్ ఎస్సై బి రవితో కలిసి రెవిన్యూ కార్యాలయంలో మండలంలోని జెసిబి ఓనర్స్, ట్రాక్టర్స్ ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండల వ్యాప్తంగా అక్రమ తవ్వకాలకు పాల్పడిన, లేదా అక్రమ మట్టిని తోలకానికి పాల్పడిన, రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యూరియా కట్టకోసం తిప్పలు



**కారేపల్లి, మహా :** యూరియా కట్ట కోసం రైతుకు తిప్పలు తప్పటం లేదు. రెండు రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్నా రాక పోవటంతో రైతుకు కోపం కట్టలు తెంచుకుంది. తమకు యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కారేపల్లిలో రైతులు శనివారం రోడెక్కారు. కొమరం భీం సెంటర్‌లో రోడ్డుపై రైతులు భైటాయించి అందోళనకు దిగారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పంధించి కారేపల్లి సోసైటీకి యూరియా రప్పించాలని డిమాండ్ చేశారు. రైతులు అందోళన చేస్తున్నవిషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర యూరియా కొరత లేకుండా చూడాలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు పనులు కల్పించాలి

**కారేపల్లి, మహా :** మాధారం డోలమైట్ మైన్స్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలుగా పనులు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వారికి పనులుకల్పించాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.రామయ్య డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లి మండలం మాధారంలోని డోలమైట్ మైన్స్ కార్యాలయంలో సీవిల్ ఇంజనీర్ ప్రవీణ్ ను కలిసి వినతిపత్రం అందేశారు. ఈసందర్భంగా జీ.రామయ్య మాట్లాడుతూ డోలమైట్‌లో కాంట్రాక్ట్ కార్మికులుగా 30 ఏండ్లుగా పని చేస్తున్నారని వారికి పనులు కల్పించక పోవటంతో జీవనాధారం కోల్పతున్నారన్నారు. మైన్స్‌లో రైల్వే పనులు టెండర్ వేసిన టెండర్‌దారుడు వర్క్ అర్డర్ తీసుకోక పోవటంతో మైన్స్ యాజమాన్యం పనులు నిర్వస్తుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 26 రోజుల పని దినాలు కల్పించాల్సి ఉండగా కేవలం 11 రోజులు పనులు కల్పిస్తుందన్నారు. రిటెండర్ పిలవాల్సిన యాజమాన్యం దానికి చర్యలు తీసుకోవటం లేదన్నారు.



## శభాష్ మేడమ్!

**నేలకొండపల్లి, ఆగస్టు 23 మహా:** సైకిల్ తోక్కటం వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు విద్యార్థులతో పాటు..సైకిల్ తొక్కిన వ్యాయమ ఉపాధ్యాయురాలు.. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినులకు రాష్ట రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సైకిల్ అందించారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని.. ఆ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు కె. అన్నపూర్ణ విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు వారితో పాటే సైకిల్ తొక్కారు. బోదులబండ నుంచి నేలకొండపల్లి వరకు సైకిల్ తొక్కుతూ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. టీచర్ విద్యార్థినులతో పాటు సైకిల్ పై నేలకొండపల్లికి 'చేరుకున్న వ్యాయమ ఉపాధ్యాయు రాలు ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...విద్యార్థినులకు సైకిల్స్ అందించిన మంత్రి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మత్స్య సోసైటీ సంఘం సభ్యుల సంక్షేమమ లక్ష్యం



**నేలకొండపల్లి, ఆగస్టు 23 మహా:** చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యమని, వారికి కమిటి అండగా నిలుస్తుందని సోసైటీ అధ్యక్షుడు మహామ్మద్ ఖాసీం పేర్కోన్నారు. మండలం లోని చెరువుమాధారం మత్స్య సోసైటీ సభ్యుడు అనారోగ్యం కు గురైన రాయగూడెం కు చెందిన సోసైటీ డైరెక్టర్ వెన్నబోయిన జనార్దన్ ను శనివారం పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రూ.20 వేల ఆర్థిక సహాయం ను అందించారు. అదే విధంగా అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన సభ్యుడు నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి...నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సోసైటీ లో సభ్యులను బలోపేతం చేయటమే కాకుండా వారి కి అండగా నిలుస్తుందని అన్నారు. సభ్యుల సంక్షేమం కోసం పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి పృధ్వీ, డైరెక్టర్ బలరాం, శేషయ్య, వెంకటరమణ, గ్రామ పెద్దలు రోశయ్య, నాగయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మహా):** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ



సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ, ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి



వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు. శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాలను తనిఖీచేసిన అధికారులు

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలోని కారేపల్లి మోడల్స్కూల్, గాంధీనగర్ గిరిజన సంక్షేమ గురుకులం, తెలంగాణ ఏకలవ్య మోడల్గురుకులంలను మండల అధికారులు శనివారం



తనిఖీలు నిర్వహించారు. మోడల్ స్కూల్, గిరిజన గురుకులాలను ఏంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావులు, ఏకలవ్య పాఠశాలను వ్యవసాయాధికారి బట్టు అశోక్కుమార్, ఏఈవో బీ.నరేష్లు తనిఖీలు చేసారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులు, వంట రూము, స్టాక్ రూములను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశానుసారం వేడి వేడి అన్నం వడ్డించాలని, మెనూ క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు.

## మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి కాంగ్రెస్

**నేలకొండపల్లి, ఆగస్టు, 23 మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిందని బీజేపీ ఇంచార్జీ మార్తి వీరభద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని



కోరుతూ... బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వలన యూరియా కోరత ఏర్పడిందని అన్నారు. గ్రామాలలో –డెంగీ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, ప్రధాన కార్యదర్శులు మల్లేబోయిన గోవిందరావు, రామకృష్ణ, కొడవటిగంటి శివయ్య, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, షర్ఫుద్దీన్, దివాకర్, మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలి

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల మహాసభను జూనియర్ కాలేజిలో నిర్వహించారు టేకులపల్లి మండల నాయకులు ఎ లోకేష్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా జిల్లా కార్యదర్శి జె. గణేష్ పాల్గొని




మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుముడిగా దాడి చేస్తున్నాయని సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని, ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయన్నారు.

## సూరవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

**టేకులపల్లి - మహా :** కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నేత మాజీ జాతీయ కార్యదర్శి నల్లగొండ జిల్లా రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని



లోటు అనునిత్యం ప్రజల గురించి ఆలోచించి వారి కోసమే పనిచేసిన సుధాకర్ రెడ్డి ఇంక లేరు అంటే నమ్మలేకపోతున్నాను. కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి స్థాయికి చేరారు. ఏ పదవిలో ఉన్న విలువలతో రాజీ పడకుండా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా. కార్మిక నాయకుడిగా. ఉద్యమ నేతగా క్రియాశీలక నాయకుడు. పార్టీకి పనిచేసిన సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి అర్పించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రూ.300 కోట్లతో నర్మెట్టలో ఆయిల్ పామ్ పరిశ్రమ సిద్ధం



**ఖమ్మం, మహా:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో దాదాపు రూ.300 కోట్లతో నిర్మితమైన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ పరిశ్రమ పూర్తి స్థాయిలో సిద్ధమై, ప్రారంభోత్సవానికి సన్నద్ధమైంది. ఈ ఫ్యాక్టరీ ప్రారంభం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఆయిల్ పామ్ రైతులకు నేరుగా లాభం చేకూరనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. డా. బీఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం జరిగిన కీలక సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల ఆయిల్ పామ్ సాగు, పరిశ్రమల విస్తరణపై సమగ్ర చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగ రాఘవరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రాఘునందన్‌రావు, హార్టికల్చర్ ఎండీ యాస్మీన్ భాషా ఐఏఎస్‌తో పాటు ఆయిల్ ఫెడ్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి సంబంధించి ఏ చిన్న లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆయిల్ ఫెడ్ అధికారులకు మంత్రి సూచించారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా సాగులో ఉన్న ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌ల పురోగతిని వేగవంతం చేసేలా క్రమపద్ధతిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తయ్యేలా కఠినమైన నిబంధనలు పాటించాలని మంత్రి హెచ్చరించారు. ఇకపై ఆయిల్ పామ్ సాగు, పరిశ్రమలపై ప్రతి నెలా సమీక్షలు నిర్వహించి పురోగతిని పర్యవేక్షిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫెడ్ ఎండీ శంకరయ్య, ఓఎస్‌డీ కిరణ్‌కుమార్, ఈడీ ప్రశాంత్‌కుమార్, జీఎం సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ తిరుమలేశ్వర్ రెడ్డి, హెచ్‌ఆర్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి భూమిపూజ



**బోనకల్ మహా:** శంకుస్థాపన చేసిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు. లబ్ధిదారుడైన చేబ్రోలు వెంకట నరసయ్య కుటుంబ సభ్యుల సమక్షంలో కార్యక్రమం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమవుతున్నాయి. ఈరోజు రావినూతల గ్రామంలో లబ్ధిదారులైన చేబ్రోలు వెంకట నరసయ్య ఇంటికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, చేబ్రోలు వెంకటేశ్వర్లు గారు భూమి పూజ చేసి,శంకుస్థాపన చేశారు.

## గ్రంథాలయాల నిర్మాణానికి సహకరించండి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మహా):** జిల్లాలోని చంద్రుగొండ, దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు పాల్గొన్నారు.

## ఖమ్మం లో డ్రెయిన్ పనుల పరిశీలన



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 54వ డివిజన్‌లో జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించిన కమిషనర్, పనుల నాణ్యత, ప్రమాణాలపై సమగ్ర సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ పర్యటనలో అధికారులు పనులకు సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించారు. మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా, మౌలిక వసతులు మెరుగుపడేలా ఈ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన పర్యావరణం, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే తమ లక్ష్యమని కమిషనర్ స్పష్టం చేశారు.

## ఖమ్మం నగర శుభ్రతకు కొత్త ఊపు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ విస్తృత స్థాయిలో శుభ్రతా కార్యక్రమాలు ప్రారంభించింది. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డివిజన్లు 21 నుండి 30 వరకు విస్తృత శుభ్రత, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు అమలవుతున్నాయి. రహదారి శుభ్రపరచడం, డ్రెయిన్‌లను క్లీనింగ్ చేయడం, చెత్త సేకరణ కేంద్రాలను తొలగించడం, ఖాళీ ప్రదేశాలను పరిశుభ్రంగా మార్చడం, నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో నీటిని తొలగించడం, బహిరంగ ప్రదేశాల్లో మొక్కలు కత్తిరించడం వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. దీనితో పాటు, డెంగ్యూ, కాలానుగుణ వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం, వాడినంత మానేసే ప్లాస్టిక్ ఉత్పత్తులపై కఠిన నిషేధం అమలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టబడుతోంది. ఈ చర్యలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశుధ్య విభాగానికి చెందిన సిబ్బందికి పలు కీలక సూచనలు అందజేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణను శాతం వందకు అమలు చేయడం, ప్రతి డివిజన్‌లోని ఖాళీ ప్రదేశాలు, డ్రెయిన్‌ల శుభ్రతా పనులను రికార్డు చేయడం, ఆటోలు మరియు ట్రాక్టర్ల మరమ్మతులను సమయానికి పూర్తి చేయడం వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చెత్తను వర్గీకరణ లేకుండా డంప్ చేయకూడదని, పెద్ద పరిమాణంలో ప్లాస్టిక్ వస్తువులను చెత్తలో కలపకుండా నిరోధించాలని సూచించారు.

## పాఠశాలల్లో ఉల్లాసంగా నో బ్యాగ్ డే

**కూసుమంచి, ఆగస్టు 23, మహా:** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను బయటికి తీసుకురావడానికి, వారిలో నూతన ఆవిష్కరణలకు ఆలోచన రేకెత్తించడానికి మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించడం జరిగిందని ఎంఈవో బీవీ రామాచారి తెలిపారు. విద్యార్థులపై బడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుంచి ప్రతినెల నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను ఉపాధ్యాయుల సారథ్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాలను మండల విద్యాశాఖాధికారి రామాచారి నేలపట్ల, కంసలితండా, లోక్యాతండ, పాలేరు ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులు చేపట్టిన మట్టి వినాయకుల తయారీ, బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, తదితర సృజనాత్మక కార్యక్రమాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవోతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పల్లె నిద్ర కార్యక్రమం

**చింతకాని ,ఆగస్టు 23 (మహా):** బిజెపిరాష్ట్ర పార్టీ సూచన మేరకు జిల్లా పార్టీ ఆదేశానుసారం మండలంలో విస్తృత పర్యటన లో భాగంగా రేపల్లెవాడ గ్రామ రైతులను రైతు కూలీలను పరామర్శించి పెసర పంట పండించిన రైతులు బాధలు వర్ణాతీతం వారు ఒక రైతు ఎనిమిది ఎకరాలు ఏస్తే ఎకరానికి ఎనిమిది బస్తాలు అంటే 8 క్వింటాల్ పెసర పండింది అందులో సగం కూలీలకు సగం రైతుకు అని వారి బాధలు చెప్పుతుంటే ఎంతో బాధ వేసింది మళ్లీ వ్యవసాయం చేయాలంటే పెట్టుబడులు లేవని ఎంతో కన్నీటి పర్యంతం అయ్యారు ఈ పరిస్థితిని ప్రభుత్వాలు తెలుసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రబారి, మందడపు సుబ్బారావు, ముఖ్యఅతిథి మేకల నాగేంద్ర ,మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు సమస్యను పార్టీ దృష్టికి తీసుకెళ్తామని వారికి తెలియజేశారు.

## పాలేరులో పొలంలో రైతు మృతి

**కూసుమంచి, ఆగస్టు 23, మహా:** మోటార్ ఆన్ చేసి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి పొలం వద్దకు వెళ్ళిన రైతు విగతజీవుడై కనిపించాడు. ఎప్పటికి ఇంటికి రాకపోవడంతో పొలం వద్దకు వెళ్ళిన కుటుంబ సభ్యులు రైతును చూసి షాక్ తిన్నారు. బావిలో పడిన రైతు చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంతకు ఆ రైతుకు ఏమైంది.. ఎందుకు చనిపోయిండూ..? పోలీసులు చెబుతున్న ముచ్చటేంది..? కుటుంబ సభ్యులు ఏం చెబుతున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి వీరభద్రారెడ్డి(52) శనివారం అనుమానాస్పందంగా మృతిచెందినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. పాలేరు గ్రామానికి చెందిన యడవల్లి వీరభద్రారెడ్డి శనివారం ఉదయం 8గంటల సమయంలో తన పొలంవద్ద మోటారు ఆన్ చేయడానికి వెళ్లి, ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బావిలోని ఫుట్ బాల్ దగ్గర విగతజీవిగా ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని సందర్శించి, పోస్టుమార్టం నిమిత్తం దేహాన్ని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. వీరభద్రారెడ్డి కుమారుడు యడవల్లి నిఖిల్ రెడ్డి తన తండ్రి విద్యుత్ షాక్ వల్లగాని, పాముకాటు వల్లగాని, మరే ఇతర కారణంతోనే చనిపోయి ఉంటాడో తెలియదని, ఈ విషయం పై సమగ్రంగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# పత్తి మార్కెట్‌లో చెస్ బిల్లుల దొంగతనం.!



**ఖమ్మం, మహా:** రైతులు రక్తం ధారపోసి, చెమట చిందించి పండించిన పత్తికి న్యాయమైన ధర లభించాలని, లావాదేవీలు పారదర్శకంగా ఉండాలని మార్కెట్ యార్డులు స్థాపించబడ్డాయి. కానీ నేటి పరిస్థితి భిన్నంగా ఉంది. ఖమ్మం పత్తి మార్కెట్‌లో జరిగిన తాజా 'చెస్ బిల్లుల' దందా దీనికి నిదర్శనం. ఒక ట్రేడర్ పేరుతో నకిలీ చెస్ బిల్లులు ముద్రించి, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో ఉన్న ఒక ప్రముఖ సంస్థకు పత్తి సరఫరా చేసిన విషయం వెలుగులోకి రావడం సంచలనం సృష్టిస్తోంది. ఆ సంస్థ తమ లెక్కలు సరిచూసుకోగా, రికార్డులు సరిపోలకపోవడంతో అసలు దందా బయటపడింది. ఈ దొంగ బిల్లులతో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయని వ్యాపార వర్గాలు చర్చించుకుంటున్నాయి. అయినప్పటికీ, ఈ నేరానికి పాల్పడిన వ్యాపారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, మార్కెట్ ఉన్నతాధికారి, పాలకవర్గం రాజీ ప్రయత్నాలు చేస్తున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. రైతుల శ్రమకు రక్షణగా ఉండాల్సిన వారే అక్రమాలకు మద్దతు ఇస్తున్నారన్న అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి. గతంలోనూ అదే అధికారి పనితీరుపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా, రాజకీయ మద్దతుతో ఆయన పదవిలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం పత్తి మార్కెట్ దందా జిల్లావ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.

## విశ్లేషణాత్మక వార్తా కథనం

ఖమ్మం జిల్లా పత్తి మార్కెట్‌లో 'చెస్ బిల్లుల' దందా బయటపడటం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఒక ట్రేడర్ పేరుతో నకిలీ బిల్లులు ముద్రించి, వాటి ఆధారంగా పత్తిని ఎగుమతి చేసిన వాస్తవం బహిర్గతమైంది. ఈ పత్తి గుంటూరులోని ఒక ప్రసిద్ధ సంస్థకు సరఫరా చేయబడింది. ఆ సంస్థ తమ ఖాతాల్లో ఎంట్రీలు చేయగా, అసలు ట్రేడర్ బిల్లులతో రికార్డులు సరిపోలకపోవడంతో ఈ మోసం బయటపడింది.

## ఎలా బయటపడింది?

గుంటూరులోని కంపెనీ తమ లెక్కలను సరిచూడగా, ఇన్‌పుట్ రికార్డులు ఖమ్మం మార్కెట్ రికార్డులతో సరిపోలలేదు. దీంతో అనుమానాలు మొదలయ్యాయి. వెంటనే ఆ సంస్థ అధికారులు విచారణ జరిపి ఖమ్మం మార్కెట్‌ను సంప్రదించగా, ఆ బిల్లులు నకిలీవని తేలింది.

## దొంగ బిల్లుల వెనుక వలయం

సాధారణ వ్యాపారి ఇంత పెద్ద దందాకు ఒంటరిగా తెగబడటం అసాధ్యం. మార్కెట్‌లోని కొంతమంది అధికారులు, ప్రభావశీలుల అండ లేకుండా నకిలీ చెస్ బిల్లులను ముద్రించడం సాధ్యం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. బిల్లుల ముద్రణ, లావాదేవీల ట్యాలీ, ఎగుమతులకు అవసరమైన అనుమతులు – ఇవన్నీ ఒక బలమైన నెట్‌వర్క్ లేకుండా జరగవు.

## కేసు పెట్టకపోవడమే అనుమానం

దొంగ బిల్లుల దందా బయటపడినా, సదరు వ్యాపారిపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు కాలేదు. బదులుగా, మార్కెట్ ఉన్నతాధికారి, పాలకవర్గం అతడిని కాపాడేందుకు రాజీకి ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఈ పరిణామం రైతాంగంలో ఆగ్రహం నింపుతోంది. "ఇంత పెద్ద మోసం బయటపడినా కేసు పెట్టకపోవడం ఎందుకు?" అనే ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది.

## రాజకీయ అండతోనే సాహసమా?

గతంలోనూ ఆ అధికారి పనితీరుపై అనేక ఆరోపణలు వచ్చాయి. అయినప్పటికీ, ఆయన పదవిలోనే కొనసాగుతున్నారు. ఇప్పుడు మళ్లీ కొత్త దందా బయటపడటంతో "రాజకీయ అండతోనే ఇంత పెద్ద మోసం జరిగిందా?" అన్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.

## రైతుల ఆగ్రహం

రైతులు తమ పత్తిని యార్డులో అమ్ముకుంటే తమ కష్టానికి గౌరవం దక్కుతుందని ఆశిస్తారు. కానీ మార్కెట్‌లో ఇలాంటి దందాలు జరుగుతుంటే, రైతుల కష్టం వ్యాపారుల మాయాజాలానికి బలి అవుతోందన్న భావన కలుగుతోంది. రైతు సంఘాలు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఖమ్మం పత్తి మార్కెట్‌లో బయటపడిన దొంగ చెస్ బిల్లుల దందా కేవలం ఒక్క సంఘటన కాదు. ఇది మార్కెట్‌లో నెలకొన్న లోతైన అవినీతి, అధికార-వ్యాపార మైత్రి, రాజకీయ అండకు నిదర్శనం. రైతుల చెమటతో పండిన పత్తిపై వచ్చే లాభాలు అక్రమార్కుల చేతుల్లోకి పోతుంటే, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ మరింత బలపడుతోంది. ఇప్పుడు ప్రశ్న ఒకటేఈ దందాకు పాల్పడినవారిని కాపాడుతారా? లేక రైతుల న్యాయం కోసం కఠిన చర్యలు తీసుకుంటారా?



# మాంటిస్సోరి స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కారేపల్లి, మహా:** మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థినీ,విద్యార్థులు శ్రీకృష్ణ,గోపికల వేషధారణతో అందర్నీ ఆకట్టుకున్నారు.ఎంతో సంతోషంగా,తమ స్నేహితులతో కలిసి పాఠశాల విద్యార్థులు విభిన్నమైన కాస్ట్యూమ్స్ తో సందడి చేశారు.పాఠశాల బోధనా సిబ్బంది విద్యార్థులు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ మినిజోజో,సంధ్య,రామలక్ష్మి, చంద్రకళ, రాణి,సాయివేణి, పేరెంట్స్ పాల్గొన్నారు.

# పది రోజులే గడువు

- సెప్టెంబర్ లోనే స్థానిక ఎన్నికలు
- రెండవ వారంలో నోటిఫికేషన్..
- బీసీలకు కాంగ్రెస్ వాటా 42శాతం
- జనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశం..
- ఆమోదించిన పీఏసీ,పీసీసీ
- 25న కేబినెట్ మీటింగ్ లో ఆమోదం..?

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి బీసీ రిజర్వేషన్లు ప్రధాన ఎజెండాగా మారాయి. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లును ఆధారంగా చేసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల దిశగా పెద్ద అడుగు వేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించడం సెన్సేషన్ రేపింది. పీఏసీ, పీసీసీలు ఇప్పటికే ఈ నిర్ణయానికి అంగీకారం తెలిపాయి. దీంతో బీసీ వర్గాలకు గట్టి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందడుగు వేసినట్లైంది. ఈ ఎన్నికలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవాలని చూస్తోంది. బీసీ వర్గాల మద్దతు పొందడమే లక్ష్యంగా ప్రభుత్వం 42% రిజర్వేషన్ల కార్డు ఆడింది. ఇది ఒకవైపు బీసీలలో ఉత్సాహం నింపగా, మరోవైపు ప్రత్యర్థి పార్టీలను ఇబ్బందుల్లో పడేసే వ్యూహంగా కనిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ ఓట్లు నిర్ణాయకమనే వాస్తవం దృష్ట్యా ఈ నిర్ణయం రాజకీయపరంగా కీలక మలుపు తిప్పే అవకాశం ఉంది. బీసీలకు పెద్ద ఎత్తున రిజర్వేషన్లు అమలు చేయడం వలన, స్థానిక సంస్థల ఎన్నికలు తీవ్ర రాజకీయ సమరభూమిగా మారబోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ అడుగుతో బీసీ ఓటు బ్యాంక్‌ను సమగ్రంగా ఆకర్షించాలనుకుంటోంది. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ ఈ నిర్ణయంపై తీవ్ర విమర్శలు చేయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ, తమ పాలనలోనే బీసీ రిజర్వేషన్ల కోసం బిల్లులు ఆమోదించామని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌పై ప్రతిఘటన మోడల్‌లోకి వెళ్లనుంది.